**International Journal of Academic Research**
**ISSN: 2348-7666; Vol.5, Issue-1, January, 2018**
**Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in**

# శ్రీకాకుళం బూర్జమండలంలో గ్రామాలు - జానపద సంస్కృతి

ఎస్.వి. రమణ,
ఎం.ఏ. ఎం.ఫిల్
అంథ్రోపన్యాసకులు,
మహారాజ కళాశాల (స్వయంప్రతిపత్తి),
విజయనగరం - 535 002.
చరవాణి : 9441417582.

## జానపద విజ్ఞానం మానవ సమాజాలు సంస్కృతి స్వభావాలు:

జానపద విజ్ఞానం మానవ సమాజానికి సంబంధించిన శాస్త్రీయ అధ్యయనం కాబట్టి మానవ సమాజం స్వరూప స్వభావాలు తెలుసుకోవడం నేడు అత్యంత ఆవశ్యకం. మానవ శాస్త్ర దృక్పథంతో పరిశీలిస్తే మానవ సమాజానికి, సమాజ విధానానికి, సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలు తేటతెల్ల మవుతాయి. సమాజం అభివృద్ధి చెందడానికి నాగరికతను సంతరించుకోవడానికి సంస్కృతి ముఖ్య మైనది. సంస్కృతి ప్రయోజనాలకోసం తమను తాము జాతి, కుల, మత, వర్గ,ఆర్థికమైన విషయాలుతోట్పాటును అందిస్తాయి.ఇటువంటి సమాజాల వల్ల సంస్కృతి నిర్మాణం జరుగుతుంది. మానవజాతి పుట్టిన నాటి నుండి మానవ మనుగడకు అవలంభించిన విధానాలు సంస్కృతిలో భాగాలు. సంస్కృతి "ఝురీ ప్రవాహం" తరచూ మార్పును కోరుకుంటుంది. కొత్త అవసరాలను సంతరించుకొంటుంది. ఆయా ప్రాంతాలలో వున్న భౌగోళిక పరిసరాలు (వనరులు) దృష్ట్యా సంస్కృతి మార్పుచెందుతుంది. ఆచార వ్యవహారాలలో మార్పులు వస్తూ ఉంటాయి.

మానవుని ఆహార నియమాలలో లెక్కలేనన్ని బేధాలు. కుల, మత. జాతి పరంగా సంస్కృతి ప్రతిబింబిస్తున్నాయి. పంటలు పండించే విధానంలో, వినియోగించే సాంకేతిక వస్తు సామగ్రిలో ఎన్నో బేధాలు. మానవులు దుస్తులు, ఆభరణాలుమొదలైన విషయాలలో బేధాలు కలవు. శరీర నిర్మాణం, ఆచారవ్యవహారాలు, కుల, మత, జాతి పరంగా సంస్కృతుల తీరులు వేరు వేరుగా ఉంటాయి. భాషా వాడుక, ఆర్థిక, ప్రాంతీయ, భౌగోళిక స్థితిగతులను బట్టి సంస్కృతి వేరుపరుస్తుంది. అలాగే సంబంధ బాంధవ్యాలలో, వివాహ వేడుకలలో, ఉత్సవాలలో ఒక్కొక్క సంస్కృతిని కలిగి వుంటాయి. ప్రతీ ప్రాంతంలో కొన్ని ప్రత్యేకమైన సంస్కృతులు కలిగివుంటాయి.

బూర్జమండలంలో జానపద సాహిత్యం, గేయాలు, కథా రహిత, సహితము, శ్రామిక గేయాలు, పారమార్థిక, పురాణ, తాత్విక గేయాలు, శ్రామికుల స్త్రీల, పురుషుల పాటలు, వృత్తిపరంగా గాయకులు, పాడుపుకథలు, సామెతలు, నుడికారాలు, పగటి వేషాలు, వీధి నాటకాలు, బమ్మలాటలు, బుడబుక్కల పాటలు, చెక్కభజనలు, తప్పెటగుళ్ళు, మరెన్నోకులు, మత పరమైన కళారూపాలు కలవు కొన్నింటిని చెప్పడం జరిగినది.

బూర్జమండలంలో గ్రామాలు ప్రకృతి సోయగాలు ఒకవైపున కొండలు, ఇంకోవైపున నాగావళినది ఒడ్డున వున్న గ్రామాలు గ్రామీణ (జానపద) సంస్కృతితో నాగరికతను సంతరించుకున్నాయి. వ్యవసాయిక జీవన విధానం ఈ ప్రాంత ప్రజల ప్రత్యేకత. 'పల్లెలే పట్టుగొమ్మలు'. భారతదేశ ఆర్థిక ప్రగతిని మార్గేదిశలో పయనిస్తున్నాయి. గ్రామాలలో నివసించే ప్రజలను గ్రామీణులని, జానపదులని అంటారు. వారి జీవన విధానంలో వారి మనుగడనుంచి వచ్చిన ఆచార వ్యవహారలను జానపద సంస్కృతి అని చెప్పవచ్చును. సంస్కృతి, నాగరికత ఒకేలా వున్న పదాలు. కానీ సంస్కృతి సంప్రదాయంలోనుంచి

వచ్చింది. మానవునిలో అంతర్గతంగా పనిచేస్తూ బయటికి వ్యక్తమౌతాయి. నాగరికత అనేది మానవునిలో ఆధునికతను కనిపిస్తూ మానవుని బాహ్యజీవన విధానం తెలియజేస్తుంది.

గ్రామాలు సమాజ నిర్దేశాలు. మానవుడు పుట్టినప్పటినుండి చదువు వరకు వారి వారి అవసరాలకు అనుగుణంగా ఆయా పరిసరాలు ప్రాముఖ్యను సంతరించుకుంటాయి. జీవన విలువలను వెలువరిస్తాయి. జీవావరణముల ఒక జాతి, మతం, కులము, వివిధ వృత్తులవారందరూ కలిసిగట్టుగా గ్రామాలలో జీవిస్తుంటారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కనబరుస్తారు. సమాజమంతా సంఘటితంగానే జీవిస్తారు ఎవరి పనిపాటల్లో వారివారి వృత్తిపరమైనటువంటి, కులపరమైనటువంటి పనుల్లో నిమగ్నమై సంఘజీవన విధానాన్ని సంస్కృతి ప్రత్యేకతను చాటుతారు. ఒకప్పుడు మానవుడు వస్తుమార్పిడి విధానంలో జీవనాన్ని సాగించేవాడు. సమాజం ఆధునికతను సంతరించుకున్న తర్వాత ద్రవ్యచెలామణి విరివిగా వాడుకలోనికి వచ్చిన తర్వాత జీవన విధానంలో క్రొత్తపోకడలు కానవస్తున్నాయి.

గ్రామాల్లో ప్రజలు వారి నిత్యజీవిన విధానంలో ఆయా కాలాల్లోని అవసరాలనకనుగుణంగా ముందుగానే అన్నింటిని సమకూర్చుకుంటారు. వారి జీవనవిధానమునకు అనేకరకములైన పంటలు వరి, చెరకు, గోగు, వేరుశనగ, నువ్వులు, రాగులు, పెసలు, మినుములు మొదలైన వాణిజ్య పంటలన్నింటిని పండిస్తారు. వీటినే కాకుండా మాంసాహారులు కోళ్ళను, గొరెల్రను కూడా పెంచుతారు. ధరించినటువంటి బట్టలను దేవాంగులు తయారుచేసి ఈ ప్రాంతాలలో జీవిస్తూ వుంటారు. ఈ మండలంలోని ప్రధానమైనటివంటి రైతులకు అన్నిరకముల సదుపాయాలను కల్పించడానికి ఇతరములైన చేతివృత్తుల వారు జీవిస్తున్నారు.

వాణిజ్యవ్యాపారాలకు గ్రామీణుల అవసరాలరకు అనుగుణంగా వస్తువులను తెచ్చి అందించేవారు(వ్యాపారులు) కూడా నివశిస్తుంటారు. ఈ విధంగా కాపు, కాళింగ, వెలమ, దమ్మల, సెగిడి, ఎరుకుల, దేవాంగ, గూల, నెయ్యిల, మాల, సాండి, జంగమ, పండా బ్రాహ్మణ, రెల్లి మొదలైన జాతులవారు ఈ మండలంలో నివసిస్తున్నారు. ఇంతే కాకుండా మరికొన్ని సంచార జాతులు, గంగిరెద్దుల వారు, బుడబుక్కలవారు, మేదర (ఎరుకుల), నక్కజాతివారు. సెగిడి , కూరాకులు మొదలైన జాతుల వారు వారి అసరాన్ని బట్టి ఈ ప్రాంతంలో జీవుస్తుంటారు.

ఈ మండలంలో ప్రధానంగా వ్యవసాయ జీవన విధానం కలిగి ఉన్నది. వీరంతా కాయకష్టం చేసుకొని బ్రతుకుతున్నారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా కాళింగ, వెలమ, కాపు జాతులవారు వ్యవసాయం చేసుకుంటారు. వీరికి సహాయపడుతూ, ఆయా కులాల వారు కూలీలుగా జీవనం సాగిస్తూ బ్రతికేస్తుంటారు.

కుమ్మరులు చేసిన కుండలు గ్రామీణులకు అత్యంత ముఖ్య మైన మట్టిపాత్రలు. ఆర్ధికస్థితి బాగాలేని వారు మట్టిపాత్రలనే వాడుతారు. మట్టి పాత్రలో పెద్దది కడవ, చాలా చిన్నది డబ్బులు పిడత (హుండీ). పూర్వ కాలంలో వివాహం జరిగే టప్పడు వంటలు వార్పులు కుండలలోనే చేసే వారు. అందులో పెద్దది గూన. ఇందులో చారు తయారు చేసే వారు. దీనినే గూన చారు అంటారు. పట్టణ వాసులకు ఇది ఎంతో ఇష్టమైనది. ఇది పదిరోజుల వరకు నిలువ వుంటుంది. ఉమ్మడి కుటుంబ ఇళ్ళల్లో పెద్ద పాలకుండ, మజ్జిగ కుండ, పుసుపు బుంగ, కారం బుంగ, వెన్న కుండలు, కూటి కుండ, మూకుడు, సట్టె, సేందాక, అన్నం వార్చుకున్న జిబ్బె, మాంసం వండుకొనే దాకలి , కుండలు, పొయ్యలు, ఒరియాలు మొదలైనవి తయారుచేసి ఆ కులాల వారు జీవనం సాగించేవారు. నేడు పైవి వాడుకలేని కారణంగా కుల వృత్తులు అంతరించి పోతున్నాయి. దీనికి కారణం ఆధునిక జీవన

విధానం వలన పూర్వ జానపద సంస్కృతి అంతరించి పోతున్నది. దీనిని తరువాత తరాలవారికి తెలియ జెప్పడమే ప్రధాన ఉద్దేశము. మట్టి పాత్రల్లో వంటవార్పూ ఆరోగ్యకరం. అతి చౌక కూడాఒక కారణం.

మానవ ఆకృతి - సంస్కృతి:

మానవుడు నాగరికతవైపు దృష్టి సాగించడమే, జాన సాంస్కృతి భిన్నమైనది. వేంకటేశ్వరస్వామి తిరుపతి, నృసింహస్వామి సింహాచలం, సత్యన్నారాయణస్వామి అన్నవరం, సూర్యనారాయణల స్వామి అరసవిల్లి, కోదండరామస్వామి భద్రాచలం, కనకదుర్గ విజయవాడ, శ్రీముఖలింగేశ్వర స్వామి శ్రీకాకుళం, మల్లికార్జున స్వామి శ్రీశైలం మొదలైనవి వైదిక దేవాలయాలు. పై దేవుళ్ళను అందరూ వారి వారి వ్యక్తిగతమైన కోరికలతో దర్శిస్తూ ఉంటారు. ఈ దేవాలయాలు చరిత్ర, పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులు నైపథ్యంగా వైదికసంప్రదాయాను సారంగా పూజలందు కుంటున్నాయి. అంతే కాక విహార, విజ్ఞాన, వినోద, విశ్రాంతి కొరకు సందర్శించి వస్తుంటారు. దీని వలన ఎన్నో పురాణ, చారిత్రిక, భౌగోళిక వాతావరణవిషయాలు తెలుసుకోవడానికి వీలుకలుగుతుంది. వీటిద్వారా భిన్నత్వంలో ఏకచశ్రీత్వం సాధించగలుగుతాం.

గ్రామదేవత పండుగ:

ఈ మండలంలోని ప్రజలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గ్రామదేవత పండుగ చేసుకుంటారు. ఈ పండుగలో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరుపుతారు. సమాజ దేవతలు - సాంస్కృతిక దేవతలు వీరినే వైదిక దేవుళ్లని అనవచ్చు. గ్రామీణులు ఏ పనిని ప్రారంభించినా ముందుగా ఈ దేవతను పూజిస్తారు. సమాజ దేవతలనగా గ్రామదేవతలు. గ్రామాలలో ప్రాచీనకాలం నుండి ఆరాధించే దేవతలు కావున వీరిని గ్రామీణ దేవతలని అంటారు. పై వారిని అసిరితల్లి అనే వ్యవహారంలో కూడా పిలుస్తారు. ఈ అసిరితల్లినే, పోలమ్మని, సత్తెమ్మని, బంగారమ్మని, దేశాలతల్లని, యింటిపేరంటాలని, పోలేరమ్మని, దుర్గమ్మని, పాదాలమ్మని, నీలమ్మని, నూకాలమ్మని, ఉజ్జీడమ్మని, సందెమ్మని, రాజమ్మను మొదలైన పేర్లతో పిలుస్తారు.

ఈ దేవతలే కాకుండా, పేరంటాళ్ళు, కులదేవతలు, ఇలవేల్పులని వివిధపేర్లతో వివిధ పద్ధతులలో పూజిస్తుంటారు. గ్రామాలలో అందరు దేవతలను పూజించేటప్పడు జాతి, కుల, మతాలకు అతీతంగా వుంటూ అందరూ పూజ చేసుకుంటారు. గ్రామల్లో వారి వారి విశ్వాసాలకు, నమ్మకాలకు అనుగుణంగా మ్రొక్కులు చెల్లించుకుంటూ నివేదన చేసుకుంటారు. గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తి, విశ్వాసాలతో ఈ పూజలు చేస్తారు. ఆయా గ్రామాల ప్రజలందరూ ఆరోగ్యంగా, ఐశ్వర్యంతో ఇంటిల్లిపాది పది కాలాల పాటు చల్లగా వుండాలని భావిస్తారు. తమ వృత్తే (వ్యవసాయం) సర్వస్వంగా భావించి వారికి సంబంధించినంత వరకు ఏ చిన్న కష్టం, నష్టం, వ్యాధులు రాకుండా ముందుకు సాగిపోవాలని కోరుకుంటారు. గ్రామస్థులు గ్రామదేవతలను పూజించేటప్పడు నిరాడంబరంగా వుంటారు. పూజా సామగ్రి కూడా రోజువారీ వాడే పూజాసామగ్రినే వాడుతుంటారు. ప్రసాదంగా పెసరపప్ప (వడపప్పు) బెల్లం, అరటిపండు; బియ్యంతో చేసిన జావ (పరమాన్నం); బియ్యం పిండితో చేసిన (అరిది) పాయసం మొదలైన పదార్ధలతో గ్రామదేవతకు నివేదిస్తారు. అంతే కాకుండా బలిగా - కోడిపుంజు, గొర్రిపోతు అమ్మవారికి ప్రీతికరమైనదని గ్రామస్థులు భావించి బలులిస్తుంటారు. గ్రామదేవతల పండగలు గ్రామానికి, సమాజానికీ, సంఘానికి ఐక్యతకు ప్రతీకగా ప్రతి బింబిస్తాయి. గ్రామదేవతను ఆరాధించే ముందు గ్రామమంతా సామూహికమై సంఘంగా ఏర్పడి. సంఘ కట్టుబాట్ల కు లోనై వుండాలని నిర్ణయించుకుంటారు. ఆ గ్రామమంతా సుఖసంతోషంతో ఉన్నప్పడే పండగచేయాలని నిర్ణయించుకుని గ్రామ తలయారీతో డప్ప

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.5, Issue-1, January, 2018
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

చాటింపు వేస్తారు. ఈ చాటింపును గ్రామస్థులంతా తెలుసుకొని ఆ పండగ పనులలో నిమగ్నమవుతారు. ముందుగా తమ తమ బంధువులదరికీ పిలుపుచేస్తుంటారు. తమ ఇంటి ఆడపిల్లలను, అల్లులను పిలుచుకుంటారు. దేవతకు చీరలు చూపించి తమ బిడ్డకి ఇస్తుంటారు. తొలకరి పంటలు వేసేటప్పుడు ఊడ్పులు ఊడ్చేటప్పుడు వీటన్నింటికీ ఓకే వేదికను చేల చేసుకుని మూడు రోజులు అనగా ఆది, సోమ, మంగళ వారాలు పండగ చేస్తారు. దీనినే వారాల పండగ అంటారు. ఈ గ్రామదేవత పండగను 3సం॥, లేదా 5 సం॥ల లేదా పది సంవత్సరాలకొకసారి చేసుకుంటారు. దీనిని సామూహికంగానే నిర్ణయించుకొని చేస్తారు. ఈ పండగలో జానపద సంస్కృతి ప్రతిబింబించే కళారూపాలను ప్రదర్శిస్తారు. ఇందులో గ్రామస్తులంతా తండోప తండాలుగా చేరి గ్రా మదేవత వద్దకు సంబరంగా వెళ్తారు. నివేదనలను సమర్పిస్తారు. ఈ గ్రామాలలోనివసించే జానపదులు, గ్రామదేవతలనే సాంస్కృతిక దేవుళ్ళను, దేవతలను కూడా పూజచేస్తారు.

వినాయక చతుర్థి :

గ్రామ ప్రజలు మనోభావాలకు, ఐక్యతకు, సుఖసంతోషాలు కలిగి వుండాలని సత్సంకల్పంతోచేసిన మొదటి పండుగ వినాయక చవితి. ప్రధానంగా విద్యార్థులకు, విఘ్నాలు తొలగి, వృద్ధిలోనికి రావాలనికోరుకుంటారు. ఈ పండుగ రోజులలో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తుంటారు.

దసరా ఉత్సవాలు :

దసరా ఉత్సవాలు. ఈ ఉత్సవాలు గ్రామాల్లోని ప్రజలు అత్యంత సంతోషదాయకంగా జరుపుకుంటారు. తమ కోరికలన్నింటిని నెరవేర్చాలని దుర్గాదేవిని పూజిస్తారు. ఈ సమయంలో ప్రతిరోజూ - రోజుకొక్క రూపంలో అలంకరిస్తారు. భక్తులు దుర్గను తమయొక్క కోర్కెలు తీరాలని, మోక్షం కలగాలని దర్శిస్తుంటారు. ఆ సమయంలో ఏ పని ప్రారంభించినా విజయం సిద్ధిస్తుందని ప్రజల ప్రఘాడ విశ్వాసం. భేతాళపూజలు కూడా చేస్తారు. గ్రామీణులు సాముగరిడీలు నేర్చుకొని ప్రదర్శిస్తారు. ఈ విద్యలు వారి యొక్క ఆత్మరక్షణకు ఉపయోగపడతాయి. ఈ సందర్భంలో కూడా బలుల రూపంలో గొర్రెలను, కోడిపుంజలను కోస్తూవుంటారు.

గౌరీ ఉత్సవాలు : (నందమ్మ) :

గౌరీ పూజ పౌర్ణమిరోజు ఈశ్వరుడు, పార్వతి, గణపతిని నందివాహనముపై వుంచి గుమ్మటిలో పెట్టి ఊరు ఊరంతా ఊరేగిస్తారు. గౌరీదేవిని లక్ష్మీదేవితో పోల్చి (వరి దుబ్బు)ను పెట్టి పూజిస్తారు. ఇలా చేయడం వలన పంటలుబాగా పండి సిరిసంపదలు కలుగుతాయని వారి నమ్మకం. ఈ సందర్భంగా నవరాత్రులు పూజించి ప్రతిరోజు సాంస్కృతిక ఉత్సవాలు చేస్తారు. ఇందులో కళారూప ప్రదర్శనలు ప్రదర్శిస్తారు. ఈ సమయంలో వివాహము కాని(స్త్రీలు) నోములునోచినట్లయితే మంచి భర్త లభిస్తాడని ప్రజలు నమ్ముతారు. ఈ సందర్భంగా శివభాగవతం, గంగాగౌరీ సంవాదం, శ్రీకృష్ణ లీలలు పులివాలకం, కటారి వేషం,సాముగరిడీలు, స్త్రీల పాటలు ఊర్మిలాదేవి నిద్ర మొదలైన ప్రదర్శనలనిస్తుంటారు.

దీపావళి పండగ:

నరకాసురుని వధని దీపావళిగా భావిస్తారు. శ్రీకృష్ణుని భార్య సత్య. నరకాసురుని చంపడంతో ప్రజలకు కలిగిన పీడ తొలిగిందని సంతోషిస్తారు. ఆ సందర్భంగా ప్రజలంతా వారి వారి ఇళ్ళల్లో పిండి వంటలు చేసుకొని, టపాలు వెలిగిస్తారు.

సాయత్రం వేళ దీపారాధనచేస్తారు. తరువాత ఐదవరోజున నాగులచవితిని అత్యంత భక్తి శ్రద్ధలతో చేస్తారు. సర్పదోషాలు తొలగిపోవాలని భావిస్తారు. పుట్టలో పాలుపోసి, నువ్వులముద్ద (చిమిలి) ప్రసాదంగా చేసి స్వీకరిస్తారు. ఆ రోజు ప్రత్యేకంగా కందపులుసు, మాంసాహారాలు గ్రామీణులు అంతా ఇష్టంగా తింటారు.

కార్తీకమాసోత్సవం:

ఈ మాసంలో గ్రామీణులు అత్యంత నియమనిష్టలతో శివారాధన చేస్తారు. ప్రతిరోజూ వేకువ ఝామున లేచి అభ్యంగన స్నానము చేసి, నదికి వెళ్ళి ప్రత్యేకంగా తెప్పలను విడిచిపెట్టి దీపాలను వెలిగిస్తారు. ఇలా చెయ్యడం వలన స్త్రీలు సౌభాగ్యంగా వుంటారని, వివాహము కాని స్త్రీలకు మంచి భర్త లభిస్తాడని వారి నమ్మకం. ఈ మాసంలో ఆహార నియమాలు పాటిస్తారు. దీక్షలు చేస్తారు. భజనలుచేస్తారు. ఈ మాసంలో ప్రతీ సోమవారం శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు. శివభక్తులందరూ ఆభిషేకం చేస్తారు. వనభోజనాలు చేస్తారు. పేదలకు అన్నదానాలు, వస్త్రదానాలు చేసుకుంటారు.

ధనుర్మాసం:

ఈ మాసం విష్ణువును, గోదాదేవిని పూజిస్తారు. మేలుకొల్పులు చేస్తారు. భజనలు ప్రత్యేకంగా వేదాంత తత్త్వ గీతాలాపన చేస్తారు. ఈ రోజులలో గ్రామంలోనున్న విగ్రహాలను రథంలో పెట్టి ఊరేగింపు చేస్తారు. అప్పడు ప్రజలు దేవుడు మా యింటి ముంగిటకు వచ్చిడని భక్తి శ్రద్ధలతో పూజలాచరిస్తారు.